RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 17 గురువారం సంపుటి : 28 సంచిక : 247



2లో

# రోడ్ల సమస్య లేకుండా చూస్తాం

టీడీపీ ఇంచార్జ్ గూడూరి

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చండి



- లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 16): తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో గిద్దలూరు పట్టణం, వివేకానంద కాలనీలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి సంబంధిత అధికారులతో చేరుకొని, అక్కడి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన తీరును అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ కాలువలు సరిగ్గా లేకపోవటం వలన వర్షపు నీరు చేరిందని అక్కడి మహిళలు తెలియజేయగా వెంటనే అక్కడ చేరిన నీటిని దారి మళ్లించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా శాశ్వత పరిష్కారం చేయాలనీ అధికారులను ఆదేశించారు. నంద్యాల రోడ్డులోని సగిలేరు వాగు వరద ఉధృతిని పరిశీలించి, వరద ఉధృతి పై అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నారని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా కంట్రోల్ రూమ్ నెంబర్ కు కానీ లేదా తనకు కానీ ఫోన్ చేయవచ్చునని తెలిపారు. రాష్ట్రంతో పాటు నియోజక వర్గంలో బుధ, గురువారాలలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. 2లో

# అత్యవసరమైతే తప్ప

## ఇళ్లలో నుంచి బయటకు రావద్దు



- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 16): ఈనెల 17 వ తేదీన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాల లోని పాఠశాలలు, కాలేజీలకు గురువారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలోనుంచి బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉన్నట్లు చెప్పారు.

# పల్లె పండుగతో రోడ్లకు మహర్దశ - ఎమ్మెల్యే కందుల



2లో

అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 16): పల్లె పండుగతో రోడ్లకు మహర్దశ వస్తుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తర్లుపాడు మండలం కేతగుడిపి పంచాయతీ లోని బుడ్డపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.బుడ్డపల్లి గ్రామంలో 55 లక్షల రూపాయలతోహా సీసీ రోడ్లు, డ్రైన్ల పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధి పండగ మొదలైందని, ఇది అసలైన పండగని, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రాలు, దేశము బాగుంటాయని, గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వంను అధికారంలోకి తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్హా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి సీఎం శక్తి వంచన లేకుండా కృషి

## రోడ్ల సమస్య లేకుండా చూస్తాం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 16): పట్టణంలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. పట్టణంలో 1.40 కోట్లతో నిర్మించనున్న రోడ్లకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు.యర్రగొండపాలెం పట్టణ, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాల తో ఈ పనులను ప్రారంభించినట్లు ఎరిక్షన్ బాబు తెలిపారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణబాయి, స్థానిక తెదేపా నాయకులు గోల్ల చిన్న వెంకట సుబ్బారావు, కాకర్ల కోటయ్య, ఎం సిహెచ్ మంత్రు నాయక్, కంచర్ల సత్యనారాయణ, కొత్త మాసు సుబ్రహ్మణ్యం, వేగినాటి శ్రీనివాస్, తోట మహేష్ నాయుడు, బిజెపి నాయకులు సూర్య నారాయణ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## పల్లె పండుగతో రోడ్లకు మహర్దశ

మొదటి పేజి తరువాయి

చేస్తున్నారని, ఐదేళ్లపాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగించిందని, గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిపోయిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగష్టు 23 న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభీష్టం మేరకు సీసీ రోడ్లు, డ్రైన్ల పనులను చేస్తున్నామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ఒకేరోజు 13,326 పంచాయతీలకు గ్రామసభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం, చారిత్రాత్మక విషయమని, పల్లె పండుగలో రాష్ట్రంలో 4,500 కోట్లతో 30 వేల పనులను చేపడుతున్నామని అన్నారు. అలాగే ప్రస్తుతం మండలానికి మూడు కోట్ల ఇరవై ఏడు లక్షలు మంజూరు చేయడం జరిగిందని బుడ్డపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో40 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, అలాగే గ్రామంలో 15 లక్షల రూపాయలతో కాలువల పనులను ప్రారంభిస్తున్నా మన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పిటిసి వెన్న ఇందిరా, సర్పంచ్ డి పెద్ద మస్తాన్, తెలుగుదేశం నాయకులు నంద్యాల కాశయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మండలస్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చండి

మొదటి పేజి తరువాయి

ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి భరోసాగా నిలుస్తుందన్నారు. తమకు సమస్య వచ్చిందని తెలియగానే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని భరోసానిచ్చిన ఎమ్మెల్యే కు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు, మండల తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, అధికార యంత్రాంగం, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## గుండ్లకమ్మ వాగు పరిస్థితిని పరిశీలించిన తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్లు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 16): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా మండలం లోని చోళ్లవీడు, జేపీ చెరువు, నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం నుండి ప్రవహిస్తున్న గుండ్లకమ్మ వాగు పరిస్థితిని బుధవారం తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం సిబ్బంది ని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తమ్మడపల్లె, గుర్రపుశాల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 16): మండలం లోని తమ్మడపల్లె, గుర్రపుశాల గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ రైతులతో కలిసి మిరప,ప్రత్తి,కంది పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేష రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు లో భాగంగా వర్షాలు తగ్గగానే వీలైనంత త్వరగా నీటిని బయటికి పంపాలని తెలియజేశారు. అలాగే ప్రత్తి పంట అధిక తేమవలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవని, కావున ఇటువంటి పరిస్థితిలో మొక్కలు ఎర్రబడటం,వడలి పోవడం, ఎండిపోవడం జరుగుతున్నది, కావున దీని నివారణకు 20 గ్రాములు యూరియా లేదా 20 గ్రాముల పొటాషియం నైట్రేట్, 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ తో లీటర్ నీటి కలిపి 5 నుండి 7 రోజులు రెండు- మూడుసార్లు పిచికారి చేయవలెనని తెలియజేశారు. అదే విధంగా అదే ఆకుమచ్చ తగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు మూడు గ్రాములు కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటి కలిపి రెండు- మూడుసార్లు 15 రోజులు వ్యవధిలో పిచికారి చేయవలెనని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ మిరప పంటలో కూడా అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోకుండా పాటించవలసిన యాజమాన్య పద్ధతులు తెలియజేశారు. పొలంలో ఎక్కడైతే నీరు నిల్చున్న చోట నుండి కాలువల ద్వారా బయటికి పంపి తేమ ఆరిన వెంటనే పైపాటుగా 25 కేజీలు యూరియా, 15 కేజీలు పొటాషియంను ఇచ్చే ఎరువులు చల్లాలని తెలియజేశారు. పైపాటుగా ఎరువులను చల్లటానికి కుదరని చోట 13.0.45 అనే ఎరువులు ఎకరానికి ఒక కేజీ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకొని పైరుకు అందించవలెనని తెలిపారు. అలాగే వేరు కుళ్ళు తెగులు ఆశించిన దగ్గర మూడు గ్రాములు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక గ్రాము ప్లాంటోమైసిన్ లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు దగ్గర పోసి తగులు నివారించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పి. ఆది రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ మాల్యాద్రి రైతు సేవ కేంద్రం సిబ్బంది షేక్.సూరజ్ బాషా, షేక్ వలి, ఆయా గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గిద్దలూరు గుండెల్లో గుబులు రేపుతున్న సగిలేరు



### - పెరుగుతున్న వరద ఉధృతి

అగ్ని న్యూస్,గిద్దలూరు(అక్టోబర్ 16): గిద్దలూరు లోని సగిలేరు వాగుకు వరద ఉధృతి పెరుగుతుంది. నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు బుధవారం సగిలేరు కు వరదనీరు వచ్చి చేరుతుంది. మరో 24 గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయింది.గిద్దలూరు పరిసర ప్రాంతాలలో తుఫాను కారణంగా ప్రజలు సమస్యలు ఎదుర్కుంటే సహాయం కోసం 6303368419 నంబర్ ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.కాగా సగిలేరు ఉధృతంగా ప్రవహిస్తే, గిద్దలూరు లో చాలా ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉంది. దీంతో ఆ ప్రాంతంలో నివసించే వారు బిక్కు బిక్కు మంటూ ఉన్నారు.

## హార్ట్ స్ట్రోక్ తో ఆర్టీసీ డ్రైవర్ మృతి








(అగ్ని ప్రతినిధి,బాపట్ల) రేపల్లె నుంచి చీరాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు కర్లపాలెం కి దగ్గరలో ఉన్న ముకుంద టీ స్టాల్ వద్ద కు రాగానే బస్సు నడుపుతున్న డ్రైవర్ కు ఒక్కసారిగా గుండె నొప్పి వచ్చింది.ఆయన చాకచక్యంతో బస్సును పొలాల్లో దించడం, అనంతరం డ్రైవర్ హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. ప్రయాణీకులను కాపాడి, ఆయన తుదిశ్వాస విడిచారు.

## చీకట్లో రోగులు.. చోద్యం చూస్తున్న అధికారులు




అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 16) : ప్రభుత్వ వైద్యశాలలో కరెంటు లేక రోగులు ఇబ్బందులు పడ్డారు.ఉదయం8 గంటల నుండి కరెంటు లేకపోవడంతో ఉక్కపోతతో వృద్ధులు,చిన్నారులు నానా అగచాట్లు పడ్డారు. వర్షాలు పడి కరెంటు వైర్లు కాలిపోయాయని వైద్యులు తెలిపారు.చిన్న పిల్లలు ఏడుస్తున్న జనరేటర్ వెయ్యలేదు అని రోగులు ఆరోపించారు. ఎట్టకేలకు సాయంత్రం నాలుగు గంటల సమయంలో విద్యుత్ సరఫరా ఇవ్వడం తో రోగులు ఊపిరి పీల్చుకున్నారు.

## మాల్యావంతునిపాడు, కోలభీమునిపాడులో పొలం పిలుస్తోంది



అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్16): బుధవారం మండలంలోని మాల్యావంతునిపాడు,కోలభీమునిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం పత్తి పంటలో అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవని, అటువంటి పరిస్థితుల్లో మొక్కలు ఎర్రబడటం, వడలడం జరుగుతుందని దాని నివారణకు 10 గ్రాములు మూడు 19.19.19, పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్ 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి 5 నుంచి 7 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని పిచికారి చేయడం వలన మొక్కలు తొందరగా కోలుకోవడానికి అవకాశం ఉందని తెలియజేశారు.ఈ వర్షాలకు భూమిలో అధిక తేమ ఉండటం వలన ప్రస్తుతం పత్తి లో పూత, కాయ రాలిపోయే అవకాశం ఉందని దీని నివారణకు ప్లానోఫిక్స్ 2 మిల్లీ.లీటర్లు 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ రమేష్ మాట్లాడుతూ మిరప పంటలో నీరు నిలిచినట్లయితే, వర్షం ఆగిన వెంటనే పొలంలో నిలిచిన నీటిని తీసివేసి ఎకరాకు 50 నుంచి 60 కె.జీలు యూరియా, 30కె.జీల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ వేసుకోవాలని, పదునులో 200కె.జీల వేప పిండి వేసుకోవాలని తెలియజేసారు. పొలంలో నీళ్లు నిలబడినచోట వేరు కుళ్లు ఆశించే అవకాశం ఉందని దాని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారీ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల్యవంతునిపాడు, కొలభీమునిపాడు సర్పంచ్ సుబ్బారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగమణి,సంధ్య రైతులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పొందుగుల వారి వివాహ వేడుకల్లో మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 16):మండలం లోని నాయుడుపల్లి గ్రామంలో పొందుగుల ఆది నారాయణరెడ్డి,చంద్రావతి ల కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు హాజరయ్యారు. నూతన వధువును ఆశీర్వదించారు. అన్నా వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐనముక్కులలో పొలం పిలుస్తుంది




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(సెప్టెంబర్ 16): మండలంలోని ఐనముక్కల, దోర్నాలగ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ 25% రాయితి పై శనగ.జె. జి 11 రకము, మండలానికి 50క్వింటా లు మంజూరు అయినట్లు తెలిపారు. కావలసిన రైతులు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు,వి.హెచ్. ఏ సుస్మిత, వి ఏ. ఏ లు శివ నాయక్, విశ్వనాథ్, పార్వతి బాయి, రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ దాటికి దెబ్బతిన్న మిరప పంట



అగ్నిన్యూస్,రాచర్ల(అక్టోబర్16): మండలం లో తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షానికి మిరప పంట దెబ్బ తిన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తుపాను ప్రభావం వల్లగత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి తోడు ఈదురు గాలులు తోలటంతో మిర్చి పంట పొలాల్లో నేలకు పడిపోయింది. పొలంలో నీళ్ల నిలబడడం వల్ల నేలకు పడిపోయిన మిరప పంట దెబ్బ తింటుందని రైతులు ఆవేదన వెలిబుచ్చారు.

## వారు మనవారు కాదు అనుమతులు ఇవ్వద్దు



### - నియోజక వర్గంలో రాజకీయం పై రైతన్నల ఆవేదన

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్16): నియోజకవర్గంలో నూతన ఒరవడికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వార్తలు వినపడుతున్నాయి.మనవాడు అయితే సరే లేనిపక్షంలో పనులు చేయవద్దు అంటూ ద్వితీయ శ్రేణి నాయకులు తమ అల్టిమేటంలో సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం అన్న రీతిలో సంబంధిత అధికారులు బాధ్యతలు నిర్వహిస్తే పార్టీతో పని లేకుండానే కొందరు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు తమ హవా చాటుకుంటున్నారు. నాయకులతో తమకు సంబంధం లేదు మేము చెప్పిన మాట వేదవాక్కు అని, తాము చెప్పిన వారికే పనులు చేయాలని తాము ఎంత చెబితే అంత అంటూ అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమాచారం. నియోజకవర్గంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మొక్కల పెంపకాలపై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంబంధిత అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం మొక్కలను మంజూరు చేయాలని నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పథకం అధికారులు బాధ్యతలు నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసి ఉన్నాయి. మండలంలో మాత్రం పరిస్థితులు అనుకూలంగా మారి ఉన్నాయని బాధిత రైతాంగం తెలియజేస్తుంది. న్యాయబద్ధంగా నిబంధనల ప్రకారం తాము దరఖాస్తు చేసుకున్నా కూడా మిల్లంపల్లి పంచాయతీలో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని కొందరు రైతాంగం తెలుపుతున్నారు. తాము మరొక పార్టీ అంటూ తమపై రాజకీయ ముద్ర వేసి కొందరు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు మొక్కలు రాకుండా సంబంధిత కార్యాలయంలో అడ్డంకులు సృష్టించారని వారంటున్నారు. గతంలో ఏ ప్రభుత్వం పోనివింత పోకడలతో ప్రస్తుతం అధికార పార్టీ నాయకులు రైతాంగాన్ని ఇబ్బందులకుగురి చేస్తున్నారని వారు వాపోతున్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఉండాలని అలా కాక రైతాంగానికి సైతం రాజకీయ మచ్చ వేస్తూ వారికి సైతం రాజకీయ ముసుగు ఏర్పాటుచేసిన ఘనత వీరికి మాత్రమే దక్కింది అంటూ తెలియజేస్తున్నారు. తమకు రాజకీయాలతో పనిలేదని న్యాయబద్ధంగా అధికారికంగా నిబంధనల మేరకు మొక్కలకు దరఖాస్తు చేసుకున్నామని కానీ కొందరు మాత్రం తమకు రాజకీయ ముసుగు తొడిగి రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలు నాయకులతో చేయాలని కానీ తిండి పెట్టే రైతులతో రాజకీయం చేస్తే భవిష్యత్తులో పరిస్థితి మరోరకంగా ఉంటుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత నాయకులు రాజకీయాలు మానుకొని న్యాయబద్ధంగా విధులు నిర్వహించాలని వారు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా ...నిర్వాసితులసమస్యలు పరిష్కరిస్తా



### - సిపిఐ బృందం తో ఇరిగేషన్ శాఖ మంత్రి రామానాయుడు

(అగ్ని ప్రతినిధి, అమరావతి) పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును త్వరలో సందర్శిస్తానని, నిర్వాసితులతో నేరుగా మాట్లాడి, వెలుగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి తగిన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని సిపిఐ బృందానికి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో గెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఐ బృందం బుధవారం విజయవాడ లోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 36 మండలాలకు కరువు తిరిగే అవకాశం ఉందని తెలిపారు.

## గిద్దలూరు లో మరో హైడ్రా



### - ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

అగ్నిన్యూస్,గిద్దలూరు(అక్టోబర్16): పట్టణంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు కు ఇరు వైపులా ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్నారు. ఎన్ని సార్లు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చిన స్పందన లేదని స్వయంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మున్సిపల్ కార్మిక సిబ్బంది సహాయంతో అక్రమ బంకులను తొలగించారు.ఇటీవల కాలంలో రోజురోజుకీ ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ప్రజల అవసరం దృష్టిలో పెట్టుకొని తొలగిస్తున్నామని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ తెలిపారు.





## వివేకానంద కాలనీలో ఇళ్లల్లోకి వర్షపు నీరు

అగ్ని న్యూస్,గిద్దలూరు(అక్టోబర్ 16): పట్టణంలోని వివేకానంద  కాలనీలో వర్షపునీరు వచ్చి చేరుతుంది. బుధవారం ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చి చేరుతూ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన వరద నీరును బయటకు తోడి పోసుకుంటున్నారు. కాలనీలో డ్రైనేజీ కాలువలను అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నారాయణ కాలేజ్ లో దారుణం




### - ఫీజుల కోసం విద్యార్థులను రోడ్డు పై నిలపెట్టిన వైనం

(అగ్ని ప్రతినిధి,విజయవాడ) విజయవాడ లోని నారాయణ కాలేజీ లో దారుణం చోటుచేసుకుంది. ఫీజు కట్టలేదని సుమారు 30 మంది విద్యార్థులను బుధవారం తెల్లవారు జాము నుంచే యాజమాన్యం రోడ్డుపై నిలబెట్టిన వైనం సంచలనం సృష్టించింది. కానూరు 100 అడుగుల రోడ్డు లోని శివ భవానీ బ్రాంచ్ స్టూడెంట్స్ కి పనిష్మెంట్ పేరుతో రోడ్డుపై నిలబెట్టిన ప్రిన్సిపాల్. ఇళ్లకు ఫోన్లు చేసి ఏడుస్తూ తమ పేరెంట్స్ కు సమాచారం ఇస్తున్న విద్యార్థులు.ఒకవైపు చదువుల ఒత్తిడి మరోవైపు ఫీజు కట్టక పోవడంతో అవమానం. పిల్లలగురించి ఆందోళన చెందుతున్న తల్లితండ్రులు.

# రైస్ మిల్లు లో మంత్రి నాదెండ్ల తనిఖీ



### - 100 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

(అగ్ని ప్రతినిధి,ఎన్టీఆర్ జిల్లా) కంచికచర్ల మండలం పరిటాల గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ గణపతి రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలో పట్టుకున్నారు. పేద ప్రజల ఆహార భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతుండడం పట్ల మంత్రి సీరియస్ అయ్యారు. పేదల ఆహారం కోసం అందించే రేషన్ బియ్యం అక్రమార్కులకు వ్యాపార వస్తువుగా మారి కాసులు కురిపిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని ఇతర బియ్యంతో కలుపుతూ ఎక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న ఘటనలు తరచుగా వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు.అందులో భాగంగా  కృష్ణా జిల్లాలో రేషన్ బియ్యాన్ని నిర్వాహకులు రీసైక్లింగ్ చేసి సాంబమసూరు బియ్యంలో కలిపి భారీ అమ్మకాలు జరుపుతున్నట్లుగా విచారణలో గుర్తించారు. లారీతో పాటు రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు మంత్రి మనోహర్ తెలిపారు.



## జలమయమైన లోతట్టు ప్రాంతాలు - పట్టించుకోని అధికారులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్16):పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. కొత్తపల్లె పొలంలో నుండి వస్తున్న నీరు రోడ్లపైకి చేరి బిఈడి కాలేజ్ రోడ్డు మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న రోడ్లు జలమయమై నడిచి వెళ్ళుటకు రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో మహిళలు, వృద్దులు,నడుస్తూ ఇబ్బంది పడుతున్నారు. పాములు స్వైర విహారం చేస్తుండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే భయ పడుతున్నారు. ఇంతవరకు మునిసిపల్ అధికారులు ఎవరు కన్నెత్తి కూడా చూడలేదు.

## నీట మునిగిన సత్యభామ యూనివర్సిటీ



(అగ్ని ప్రతినిధి,చెన్నై)తమిళనాడు రాజధాని చెన్నై ని భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. చెన్నై లోని సత్యభామ యూనివర్సిటీ వరదల కారణంగా నీట మునిగిపోయింది. దీనితో విద్యార్థులు బ్యాగులు, సామాగ్రి చెక్క మంచాల మీద పెట్టుకొని నడుము లోతు నీళ్లలో నడుచుకుంటూ యూనివర్సిటీ ని వీడి బయటికి వస్తున్నారు. సత్యభామ యూనివర్సిటీ మొత్తం కూడా నీట మునిగి పోవడంతో లైబ్రరీ, లేబరేటరీలు మొత్తం కూడా పనికిరాకుండా పోయి ఉంటాయని భావిస్తున్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటికి వస్తున్న వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారుతుంది.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)